# సాంఘిక శాస్త్ర బోధన మాధ్యమాలు/ విధానాలు

1. విద్యార్థి ప్రాథమిక స్థాయిలో మొదటగా తాను తెలుసుకోవాల్సిన అంశాల్లో ముఖ్యమైంది?

జ. తన చుట్టూ ఉన్న పరిసరాలు

2. ఆధునిక పద్ధతులకు మూల పురుషుడు?

జ. జాన్ అమోఘస్ కొమోనియన్

3. ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో ఇంద్రియ జ్ఞానం పెంపొందించడంలో సరైన బోధనా పద్ధతులను వినియోగించాలి అని తెలియజేసింది?

జ. జాన్ అమోఘన్ కొమోనియన్

4. వేటి ఆధారంగా సరైన బోధన పద్ధతులను ఎంపిక చేయాలి?

జ. విద్యార్థి అభ్యసన స్థాయి, పరిణితి, వయసు, ఆసక్తులు

5. మనోవిజ్ఞాన శాస్త్రం వ్యక్తి సాంఘీకరణ దేనితో ప్రారంభమవుతుంది?

జ. ఆటలతో

6. శైశవదశలో శిశువు ఒంటరిగా ఆటలు ఆడుకోవడం?

జ. ఏకాంత క్రీడ

7. ఏ విధానం విద్యార్థుల్లో ఉన్న అభద్రతా భావాన్ని పోగొట్టి, ధైర్యాన్ని నింపి, ఘర్షణల నుంచి దూరం చేస్తుంది?

జ. క్రీడా విధానం

8. కుటుంబం-చిన్న కుటుంబం/పెద్దకుటుంబం పాఠాన్ని దేన్ని ఉపయోగించి అర్థమయ్యే రీతిలో చెప్పొచ్చు?

జ. క్రీడాపద్ధతి

9. ప్రాథమిక స్థాయిలో అభ్యసన ఆసక్తికరంగా, ఉత్సాహంగా, సులువుగా జరపడంలో ప్రముఖమైంది?

జ. క్రీడాపద్ధతి

10. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులను కదలనీయకుండా చేస్తూ బోధించే సాంప్రదాయ పద్ధతులకు విరుద్ధంగా ఉన్న పద్ధతి?

జ. క్రీడాపద్ధతి

11. ఆటపాటలనుపయోగించి బోధించే పద్ధతి?

జ. క్రీడాపద్ధతి

12. అమూర్త భావనలను కృత్యాధార విధానంలో బోధించి వాటి పట్ల సరైన అవగాహనను కల్గించడం ఏ పద్ధతి ముఖ్యోద్దేశం?

జ. క్రీడాపద్ధతి

13. కొత్త విషయాలను కృత్యాధార విధానంలో అభ్యసించడం ద్వారా విద్యార్థి వేటిని పొందుతాడు?

జ. సంతృప్తికరమైన అభ్యసన అనుభవాలు

14. కృత్యాలు అభ్యసకునిలో వేటిని దూరం చేసి చురుగ్గా, ఉత్సాహంగా అభ్యసనలో పాల్గొనేటట్లు చేస్తాయి?

జ. నిస్తేజాన్ని, నిశ్శబ్దాన్ని

15. రకరకాల నైపుణ్యాలను ప్రదర్శించేందుకు విద్యార్థులకు --- అవకాశాన్ని కలుగ జేయడం ద్వారా వారు అభ్యసించే విషయాలను సులువుగా అర్థం చేసుకోవడానికి తోడ్పడేది?

జ. కృత్యాధార విధానం

16. పాఠ్యాంశానికి తగిన రీతిలో కృత్యాలను ఎంపిక చేయడంలో ఎవరు ప్రముఖ పాత్ర వహిస్తాడు?

జ. ఉపాధ్యాయుడు

17. భూచలనాలు పాఠంలో భూభ్రమణం, భూ పరిభ్రమణం భావనలు బోధించడం ఏ పద్ధతి?

జ. క్రీడా పద్ధతి

18. ఆచరణ ద్వారా అభ్యసనం అనే సూత్రాన్ని ఉపయోగించే పద్ధతి?

జ. క్రీడా పద్ధతి

19. సాంప్రదాయక అభ్యసన విధానంలో ఓ పెనుమార్పు తీసుకొచ్చిన పద్ధతి?

జ. కృత్యాధార విధానం

20. ఏ పద్ధతి విజయవంతం కావడానికి శిక్షణ పొందిన, బోధనపట్ల అంకితభావం ఉన్న ఉపాధ్యాయులు అవసరం?

జ. క్రీడా పద్ధతి లేదా కృత్యాధార పద్ధతి

21. సాంఘిక అధ్యయనాల్లో అత్యంత పురాతన పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

22. ఏ పద్ధతిని Speech Method లేదా భాషణ పద్ధతి అని కూడా అంటారు?

జ. ఉపన్యాస పద్ధతి

23. ఏ బోధన పద్ధతిలో ఉపాధ్యాయుడు తన ఆలోచనలను, భావాలను అనర్గళంగా మాటల రూపంలో వ్యక్తపరుస్తాడు?

జ. ఉపన్యాస పద్ధతి

24. ఉన్నతస్థాయి విద్యారంగానికి సరైన పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

25. నూతన పాఠ్యాంశాన్ని బోధించడంలో విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడానికి ఏ పద్ధతిని ఉపయోగించొచ్చు?

జ. ఉపన్యాస పద్ధతి

26. కొత్త సంగతులు, ధోరణులను అభ్యసించడానికి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని కలిగించడానికి ఏ పద్ధతి ఉపయోగిస్తారు?

జ. ఉపన్యాస పద్ధతి

27. విషయ స్పష్టతను కలిగించడానికి, విస్తృతమైన విషయ జ్ఞానాన్ని అందించడానికి, పునః సమీక్ష చేయడానికి ఏ పద్ధతిని ఉపయోగిస్తారు?

జ. ఉపన్యాస పద్ధతి

28. ఏ పద్ధతి సమయాన్ని ఆదా చేస్తుంది?

జ. ఉపన్యాస పద్ధతి

29. ఏ పద్ధతి Learning by Doing అనే అభ్యసన సిద్ధాంతానికి వ్యతిరేకమైంది?

జ. ఉపన్యాస పద్ధతి

30. సాంఘిక అధ్యయనాలలో అత్యంత విలువైన బోధనాపద్ధతి?

జ. చర్చా పద్ధతి

31. భారతదేశంలోని ప్రాచీన నలంద విశ్వవిద్యాలయంలో ప్రముఖంగా ఉపయోగించిన బోధనా పద్ధతి?

జ. చర్చా పద్ధతి

32. తరగతి గదిలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని సృష్టించి, విద్యార్థి తన ఆలోచనలను, భావాలను స్వేచ్ఛగా, నిర్భయంగా వ్యక్తీకరింపజేయడంలో సహకరించే పద్ధతి?

జ. చర్చా పద్ధతి

33. ఏ పద్ధతి ద్వారా సమష్టి నిర్ణయాన్ని ఒకే క్రమమైన ప్రక్రియలో తీసుకొని రావచ్చు?

జ. చర్చా పద్ధతి

34. దేన్ని ఓ మానసిక ప్రక్రియగా చెప్పొచ్చు?

జ. చర్చా పద్ధతి

35. ఒకరి ఆలోచన కంటే ఇద్దరి ఆలోచనలు మంచివి అనే సామెత కలిగిన పద్ధతి?

జ. చర్చా పద్ధతి

36. చర్చాపద్ధతిలో ప్రథమ సోపానం?

జ. ప్రణాళిక రూపకల్పన

37. చర్చా పద్ధతిలో ఆఖరి సోపానం?

జ. మూల్యాంకనం

38. నాయకుడు, సభ్యులు, సమస్య, విషయ సమాచారం, మూల్యాంకనం ఏ ప్రధానమైన అంశాలు ఉన్న పద్ధతి?

జ. చర్చా పద్ధతి

39. ఏ పద్ధతి ద్వారా విద్యార్థులు తమ సమస్యలకు వెనువెంటనే పరిష్కారాన్ని పొందుతారు?

జ. చర్చా పద్ధతి

40. ఏ పద్ధతి విద్యార్థుల్లో సమూహ/జట్టు మనస్తత్వాన్ని జట్టు పోటీకి, జట్టు సహకారాన్ని ప్రోత్సహిస్తుంది?

జ. చర్చా పద్ధతి

41. తోటి విద్యార్థుల అభిప్రాయాలు, భావాలను గౌరవించే విధంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చేది?

జ. చర్చా పద్ధతి

42. విద్యార్థుల్లో తార్కిక, విశ్లేషణాత్మక, విమర్శనాత్మక ఆలోచన విధానాన్ని పెంపొందించేది?

జ. చర్చా పద్ధతి

43. ఏ పద్ధతి బట్టీ అభ్యసన విధానాన్ని వ్యతిరేకిస్తుంది?

జ. చర్చా పద్ధతి

44. విద్యార్థులకు వివిధ మానసిక అంశాలపై శిక్షణనిచ్చేది?

జ. చర్చా పద్ధతి

45. అనవరమైన వాగ్వివాదాలకు, భేదాభిప్రాయాలకు, ఆవేశాలకు దారి తీసేది?

జ. చర్చా పద్ధతి

46. కాలయాపనతో కూడింది, విద్యార్థుల భావోద్రేకాలకు లోనయ్యేలా చేసేది?

జ. చర్చా పద్ధతి

47. ఉపన్యాస పద్ధతి రూపాంతరాలు?

జ. కథలు, జీవిత చరిత్రలు

48. చర్చాపద్ధతికి రూపాంతరం?

జ. వక్రృత్వం

49. ఇతరుల వాదనలను వ్యతిరేకిస్తూ తమ వాదనలను సమర్థించుకొనే అవకాశం ఉండే విధానం?

జ. వక్రృత్వం

50. సాంఘిక శాస్త్ర బోధనలో పాఠ్యాంశాలను పరిచయం చేయడంలోను, ప్రముఖమైన అంశాలను చర్చించడంలోను, సమస్యలను విశ్లేషించడంలోను చాలా ఉపయోగకరమైన పద్ధతి?

జ. సాంఘిక/సామాజిక ఉద్ఘార పద్ధతి

51. ఏ పద్ధతి విద్యార్థుల్లో సృజనాత్మకత, సహజత్వం, స్వీయ ఆలోచనలను ప్రోత్సహిస్తుంది?

జ. సాంఘిక/సామాజిక ఉద్ఘార పద్ధతి

52. విద్యార్థులు సహజమైన వాతావరణంలో సమస్యలపై సామూహిక చర్చలు జరిపి, ప్రశ్నిస్తూ ప్రకటనలు చేసి ప్రణాళికను ఏర్పరచడానికి సంఘీకృత ఉద్గార పద్ధతి అని చెప్పినవారు?

జ. యాకమ్, సింప్సన్

53. సెమినార్లు, కార్యశిబిరాలు, సిపోజియమ్స్, నిపుణులైన వ్యక్తులతో చర్చలు, మొదడుకు పని మొదలైన రకాలుగా ఉండే పద్ధతి?

జ. సంఘీకృత ఉద్ఘార పద్ధతి

54. విద్యార్థులంతా కలిసి ఓ విద్యార్థిని అధ్యక్షునిగా ఎన్నుకొని అతని ఆధ్వర్యంలో చర్చా కార్యక్రమాన్ని నడిపించే పద్ధతి?

జ. సంఘీకృత ఉద్ఘార పద్ధతి

55. ప్రణాళిక, నిర్వహణ, నివేదిక, మూల్యాంకనం ఏ పద్ధతిలోని సోపానాలు?

జ. సంఘీకృత ఉద్ఘార పద్ధతి

56. ఏ పద్ధతి విద్యార్థులు విస్తృతమైన జ్ఞానాన్ని ఆర్జించేందుకు తోడ్పడుతుంది?

జ. సాంఘిక ఉద్ధార పద్ధతి

57. ఏపద్ధతి ద్వారా ప్రణాళికను ఏర్పరచడంలోను, చర్చలలో పాల్గొనడంలోను అనుభవాన్ని గడిస్తారు?

జ. సంఘీకృత ఉద్ధార పద్ధతి

58. నాయకత్వ లక్షణాలను పెంపొందించే పద్ధతి?

జ. సంఘీకృత ఉద్ధార పద్ధతి

59. ఉపాధ్యాయుడు ఓ మార్గదర్శకునిగాను, సలహాదారునిగా, సహాయకుడిగా ఉండి విద్యార్థులంతా ఒకరికొకరు సహకరిస్తూ, ఉత్సాహంగా, ఆసక్తిగా పాల్గొనేలా చేసే బోధనా విధానం?

జ. సంఘీకృత ఉద్ధార పద్ధతి

60. ఏదైనా ఓ సమస్య ఏర్పడితే దాన్ని సమర్థంగా ఎదుర్కొని ఓ క్రమమైన శాస్త్రీయ విధానంలో పరిష్కారాన్ని కనుక్కోవడమే ?

జ. సమస్యా పరిష్కార పద్ధతి

61. విద్యార్థులు సమస్యను ధైర్యంగా ఎదుర్కోవడమే కాకుండా సమస్యను విశ్లేషణాత్మకంగా విమర్శనాత్మకంగా పరిశీలించి సమస్యను ముందుగానే ఊహించి దానికి తగిన పరిష్కార మార్గాలను అన్వేషించే నైపుణ్యాలను పెంపొందించుకోవడం?

జ. సమస్యా పరిష్కార పద్ధతి ముఖ్య ఉద్దేశం

62. నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో తార్కిక ఆలోచన, విమర్శనాత్మక, విశ్లేషనాత్మకత ఆలోచన వంటి మానసిక శక్తులకు శిక్షణనిచ్చేది?

జ. సమస్యా పరిష్కార పద్ధతి

63. విద్యార్థులకు పరిశోధనలపై ఆసక్తి కలుగజేసేది?

జ. సమస్యా పరిష్కార పద్ధతి

64. వ్యక్తికి ఓ గమ్యం ఉంది దాన్ని చేరడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏ విధానం కూడా సరైన విధంగా లేనప్పుడు సమస్య ఉద్భవిస్తుంది?

జ. గేట్స్

65. సమస్యను జవాబుకు కావాల్సిన ప్రశ్నగా సూచించిన వారు?

జ. బైనింగ్ అండ్ బైనింగ్

66. సమస్యా పరిష్కారం అనేది విద్యార్థులను సరికొత్త కోణం నుంచి ఆలోచింపచేసేదిగా సూచిస్తుంది?

జ. గేట్స్, బైనింగ్

67. విద్యార్థిలో విభిన్న ఆలోచనకు సృజనాత్మక ఆలోచన విధానాన్ని ప్రోత్సహించేది?

జ. సమస్యా పరిస్కార పద్ధతి

68. సమస్యా పరిష్కార పద్ధతి ఎన్ని రకాలు?

జ. 2 రకాలు

69. ఆగమన పద్ధతి, నిగమన పద్ధతి ఏ పద్ధతిలోనివి?

జ. సమస్యా పరిష్కార పద్ధతి

70. విద్యార్థి వివిధ అంశాలను స్వయంగా పరిశీలించి, ఓ దానితో మరొకటి పోల్చడం, భేదించడం ఏ పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

71. భాగాల నుంచి మొత్తం అభ్యసనానికి వీలయ్యే పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

72. నిర్దిష్టతల నుంచి సామాన్యాలకు లేదా సాధరణీకరణాలకు దారితీసే పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

73. విద్యార్థి పరిశీలన ద్వారా సూత్రాలు లేదా సిద్ధాంతాలను నిర్ధారించే పద్ధతి?

జ. ఆగమన పద్ధతి

74. విద్యార్థి మొదటగా విషయానికి సంబంధించిన సూత్రాలను లేదా సిద్ధాంతాలను అభ్యసించి వాటి నిజా నిజాలను పరిశీలన చేసి నిర్ధారించే పద్ధతి?

జ. నిగమన పద్ధతి

75. విద్యార్థి మొదట మొత్తాన్ని అభ్యసించి అటు తరువాత భాగాలను పరిశీలించే పద్ధతి?

జ. నిగమన పద్ధతి

76. సమస్యా పద్ధతిలో ఎన్ని సోపానాలున్నాయి?

జ. 5

77. సమస్యను నిర్వచించడం, సమస్యలోని అంశాలను విశ్లేషించడ, సేకరించిన సమాచార సహాయంతో సమస్యకు పరిష్కారాలను కనుక్కోవడం నిగమన పద్ధతిలోని ఏ సోపానంలో ఉంటాయి?

జ. సమాచారాన్ని పొందుపర్చడం

78. విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, విమర్శనాత్మక ఆలోచన, విశ్లేషణాత్మక శక్తులకు శిక్షణనిచ్చే పద్ధతి?

జ. నిగమన పద్ధతి

79. విద్యార్థి స్వీయ నిర్ణయాలు చేయడంలో సహాయపడేది?

జ. నిగమన పద్ధతి

80. అమెరికా దేశ విద్యావేత్త?

జ. జాన్ డ్యూయీ

81. ప్రాగ్మాటిక్ ఎడ్యుకేషనల్ ఫిలాసఫీ పుస్తకరచయిత?

జ. జాన్ డ్యూయీ

82. జాన్ డ్యూయీ ప్రాగ్మాటిక్ ఎడ్యుకేషనల్ ఫిలాసఫీ నుంచి గ్రహించిన పద్ధతి?

జ. ప్రాజెక్ట్ పద్ధతి

83. ప్రాజెక్ట్ పద్ధతి/ ప్రకల్పన పద్ధతిని ప్రతిపాదించిన వారు?

జ. కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన తత్వవేత్త డా. విలియమ్ హెడ్కిల్ ప్యాట్రిక్

84. విద్యార్థులు ఏదైనా ఓ సమస్యను తమ ఇష్టపూర్వకంగా ఎంచుకొని దానిపై చేసే కృషి?

జ. ప్రాజెక్టు

85. చేయడం ద్వారా అభ్యసించడం అనే సూత్రం ఇమిడి ఉన్న పద్ధతి?

జ. ప్రాజెక్టు పద్ధతి

86. ప్రాజెక్టు అనేది ఓ సాంఘిక వాతావరణంలో హృదయ పూర్వకంగా ఉద్దేశపూర్వకంగా నిర్వహించే ప్రక్రియ అని పేర్కొంది?

జ. డా. విలియమ్ హెడ్కిల్ ప్యాట్రిక్

87. సహజమైన వాతావరణంలో ఓ సమస్యాత్మక క్రియను పూర్తి చేయడమే ప్రాజెక్టు?

జ. జె.ఎ. స్టీవెన్సన్

88. పాఠశాల వాతావరణాల్లోకి తీసుకొచ్చిన నిజ జీవిత అంశమే కల్పన?

జ. బిల్లార్డ్

89. కృత్యాధార సూత్రం, ఉద్దేశ సూత్రం, అనుభవ సూత్రం వంటి ప్రాథమిక సూత్రాలున్న పద్ధతి?

జ. ప్రకల్పన పద్ధతి

90. వాస్తవికతా సూత్రం, స్వేచ్ఛా సూత్రం, ఉపయుక్త సూత్రం వంటి సూత్రాలున్న పద్ధతి?

జ. ప్రకల్పన/ ప్రాజెక్టు పద్ధతి

91. మానసిక, శారీరక కృత్యాలకు ప్రాధాన్యత ఇచ్చేది?

జ. ప్రకల్పన/ ప్రాజెక్టు పద్ధతి

92. విద్యార్థుల అవసరాలకు సంబంధించిన అంశాలను/ సమస్యలను పరిగణనలోకి తీసుకొనేది?

జ. ప్రకల్పన పద్ధతి

93. విద్యార్థులకు భావితరంలో అత్యంత విలువైన మంచి వైఖరులు, అభిరుచులు పెంపొందించేది?

జ. ప్రాజెక్టు పద్ధతి

94. విద్యార్థుల అవసరాలు, స్థాయి, అభిరుచులు, వైఖరులకు తగిన సన్నివేశాలను కల్పించే పద్ధతి?

జ. ప్రకల్పన పద్ధతి

95. కల్పించడం, ప్రకల్పన ఎంపిక ఉద్దేశ నిర్ణయం, ప్రణాళికా రచన, ప్రాజెక్టు అమలు పరచడం, మూల్యాంకనం, నమోదు చేయడం వంటి సోపానాలున్న పద్ధతి?

జ. ప్రకల్పన పద్ధతి

96. సమూహంలోని వ్యక్తుల అభిరుచులు, సామర్థ్యాలను, అనుసరించి విద్యార్థుల ప్రాజెక్టును వివిధ భాగాలుగా విభజించి వాటిని తమ మధ్య పంచుకునేది?

జ. ప్రకల్పనా పద్ధతి

97. ప్రాజెక్టు పద్ధతిలోని అన్ని సోపానాల్లో పెద్ద సోపానం?

జ. ప్రణాళిక అమలు పరచడం

98. ప్రాజెక్టు పద్ధతిలో అత్యంత ముఖ్యమైన సోపానం?

జ. మూల్యాంకనం

99. విద్యార్థులు తాము చేసిన పొరపాట్ల నుంచి కొత్త పాఠాలు నేర్చుకునే సోపానం?

జ. మూల్యాంకనం

100. విద్యార్థి స్వయంగా పనిచేస్తూ అభ్యసించడం వల్ల అర్థవంతమైన అభ్యసన దీర్ఘకాలిక స్మృతికి సోపానం అయ్యే పద్ధతి?

జ. ప్రకల్పన పద్ధతి

101. అన్ని స్థాయిల విద్యార్థులకు అవకాశం కల్పిస్తుంది, శ్రమ గౌరవాన్ని పెంచుతుంది, సమూహంలోని ప్రతి విద్యార్థి ప్రాజెక్టులో ఏ భేదం లేకుండా పాల్గొనేటట్లు చేస్తుంది?

జ. ప్రాజెక్టు పద్ధతి

102. ఖర్చు, కాలయాపనతో కూడుకున్న పద్ధతి?

జ. ప్రకల్పన పద్ధతి

103. పాఠశాల కార్యక్రమాలకు ఆటంకంగా నిలిచేది?

జ. ప్రకల్పన పద్ధతి

104. సాంఘిక అధ్యయనాలకు అత్యంత ఆసక్తికరంగాను, సహజమైందిగాను బోధించడంలో ఉపయోగించే వివిధ రకాల బోధనోపకరణాలను ఏ పద్ధతిగా చెప్పొచ్చు?

జ. వనరుల పద్ధతి

105. ఏ పద్ధతిని ప్రయోగ పద్ధతి అనికూడా అంటారు?

జ. వనరుల పద్ధతి

106. ఏ పద్ధతిని మూలాధార పద్ధతి అని కూడా అంటారు?

జ. వనరుల పద్ధతి

107. సాంఘిక అధ్యయనాలలో వాస్తవమైన లేదా సహజమైన ఆధారాలను విద్యార్థులకు పరిచయం చేసి వాటి ద్వారా విద్యార్థులకు అభ్యసన అనుభవాలను అందించి అవి స్వీయ అవగాహనకు తోడ్పడే విధానాలను ఏ పద్ధతి అంటారు?

జ. వనరుల పద్ధతి లేదా మూలాధార పద్ధతి

108. వనరుల పద్ధతి సాంఘిక అధ్యయనాల బోధనకు --- తెస్తుంది?

జ. కొత్త దనాన్ని, నాణ్యతను

109. ప్రధానంగా వనరులు ఎన్ని రకాలు?

జ. 2 రకాలు ప్రాథమిక వనరులు, ద్వితీయ లేదా గౌన వనరులు

110. భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఏ భాగంలో ఉంటాయి?

జ. ప్రాథమిక

111. సాంఘిక అధ్యయనాల్లో ప్రాథమిక సమాచారాన్ని అందించే ప్రత్యక్ష ఆధారాలే?

జ. ప్రాథమిక వనరులు

112. మరుగున పడ్డ చారిత్రక సత్యాలను సాక్ష్యాధారాలతో నిరూపించేవి?

జ. భౌతిక వనరులు

113. రాజశాసనాలు, జీవిత చరిత్రలు, చెల్లింపులు, రసీదులు, అధికార పత్రాలు?

జ. లిఖిత వనరులు

114. పాటలు, కథలు, గేయాలు, ఒగ్గు కథలు, బుర్రకథలు, వంటి ప్రాచీన సంప్రదాయాలను తెలియజేసే కళారూపాలు?

జ. అలిఖిత వనరులు

115. కోలాటాలు, తోలు బొమ్మలాట, పగటి వేషాలు?

జ. అలిఖిత వనరులు

116. సాంఘికఅధ్యయనాల్లో ప్రాథమికవనరులకుసంబంధించిన సమాచారాన్ని పరోక్షంగా వెల్లడించేవి?

జ. గౌణవనరులు

117. ఏదైనా ఓ సంఘటన జరిగినప్పుడు ప్రత్యక్షంగా అనుభవం పొందని వారు చేసే రచనలు?

జ. ద్వితీయ లేదా గౌణ వనరులు

118. వార్తా పత్రికలు, మ్యాగజీన్లు, ఏ ఆధారాలు?

జ. ద్వితీయ వనరులు

119. చెక్కులు, బాండ్లు, క్రెడిట్ కార్డులు ఏ వనరులు?

జ. ప్రాథమిక వనరులు

120. వనరులను ప్రత్యక్షంగా చూపించి వాటి ప్రాముఖ్యాన్ని వివరించడం వల్ల విద్యార్థులు నూతన పరిశోధనలు చేయడానికి ఉపకరించేది?

జ. వనరుల పద్ధతి

121. ఏదైనా ఓ విషయాన్ని లేదా అంశాన్ని ప్రత్యేకమైన నిర్దిష్టమైన దృష్టితో చూడడాన్ని ఏమంటారు?

జ. పరిశీలన

122. అభ్యసించిన అంశాలు ఎక్కువ కాలం నిలిచి ఉండడంలో విద్యార్థికి ఎక్కువగా ఉపకరించేవి?

జ. ప్రత్యక్ష అనుభవాలు

123. పరిశీలన పద్ధతిలోని రకాలు?

జ. క్షేత్రపర్యటనలు, సర్వేలు

124. విద్యార్థులను తార్కికంగా ఆలోచింపచేయడానికి ఏ పద్ధతి ఉపయోగపడుతుంది?

జ. ప్రశ్నాపద్ధతి

125. ఏదైనా ఓ తెలియని విషయాన్ని లేదా కొత్త విషయాలను తెలుసుకోవడానికి విద్యార్థి ఉపాధ్యాయుని అడిగే ప్రశ్నలు?

జ. సహజ ప్రశ్నలు

126. నాటకాల వల్ల విద్యార్థుల్లో పెంపొందేవి?

జ. సహకార భావం, సత్ప్రవర్తన, కృషి, క్రమశిక్షణ

127. ఓ అసహజ లేదా కల్పిత పరిస్థితుల్లో వాస్తవ లేదా కచ్చితమైన పాత్రను పోషించడం?

జ. పాత్రపోషణ

128. బోధన పరోక్షంగా కల్పితమైన పరిస్థితుల్లో ప్రదర్శించడాన్ని ఏ బోధన అంటారు?

జ. సిమ్యులేషన్

129. సైనికులకు ఇచ్చే శిక్షణాకార్యక్రమాల్లో ఎక్కువగా ఉపయోగించే విధానం ?

జ. సిమ్యులేషన్

130. మొదటగా ఏ సంవత్సరంలో సిమ్యులేషన్ లేదా కల్పితాల ప్రాధాన్యాన్ని వెల్లడించారు?

జ. 1961లో అమెరికాలో నెలకొల్పిన జతీయ క్రీడా మండలి

131. 1970లో జర్మనీ దేశంలో ఏ త్రైమాసిక సంచిక ప్రారంభించారు?

జ. అంతర్జాతీయ సిమ్యులేషన్ – క్రీడలు

132. చరిత్రను బోధించేందుకు ముఖ్యమైన పద్ధతి?

జ. కథాపద్ధతి

133. ఉపన్యాస పద్ధతి రూపాంతరం?

జ. కథాపద్ధతి

134. విద్యార్థుల్లో ఏకాగ్రతను, ఊహాశక్తిని పెంపొందించేది?

జ. కథాపద్ధతి

135. సాంఘిక శాస్త్ర అధ్యయనాల్లో చారిత్రక, సాంస్కృతిక అంశాల్లో పరిపూర్ణమైన జ్ఞానాన్ని అందించడంలో ముఖ్యమైనవి?

జ. వస్తు ప్రదర్శనలు

136. దేని ద్వారా ఆచార వ్యవహారాలు, వస్త్రధారణను చాలా ప్రభావవంతంగా ప్రదర్శించవచ్చు?

జ. తోలు బొమ్మలాట